# ఎన్నికల కోడ్.. పోలీసుల తనిఖీలు

**PUBLIC NOTICE**

Public is hereby informed that my clients are interested in purchasing immovable property being Agricultural Land admeasuring Acres 2-32 Guntas comprising of (a) Acres 0-06 Guntas in Survey No.77/ అ/1/1; (b) Acres 0-10 Guntas in Survey No.78/ఆ/2; (c) Acres 0-07 Guntas in Survey No.84/అ/ 2/1/1; (d) Acres 0-12 Guntas in Survey No.84/ ఆ/1/1; (e) Acres 0-10 Guntas in Survey No.84/ఆ/1/2; (f) Acres 0-12 Guntas in Survey No.85/1; (g) Acres 0-25 Guntas in Survey No.86 ; (h) Acres 0-22 Guntas in Survey No. 87; (i) Acres 0-08 Guntas in Survey No.88/1/2/1 situated at Gopularam Village, Maharajpet Grampanchayath, Shankarapally Mandal, Ranga Reddy District.

The Public is hereby informed that any person having any right, title, claim or interest of what so ever nature in relation to the above property or any portion thereof or objections to the above transaction are hereby called upon to file their objections to the undersigned with supporting documents within 15 (fifteen) days from the date of this notice. If no such objections are received, it would be deemed that no person/s other than the owners have any right, title, claim or interest over the schedule property and that all subsisting rights, title, claims and interest over the schedule property will be deemed to have been waived.

**Sd/- N.V.Sumanth,** Advocate
INDUS LAW FIRM,
#6-3-533-535,Villa No.7, Pavani Villas, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad-500082.
Ph:9849265550

సిటీబ్యూరో, మార్చి 17 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ట్రై పోలీస్ కమిషనరేట్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. పోలీస్‌స్టేషన్లు, ట్రై పోలీస్ కమిషనరేట్ల సరిహద్దులలో పికెట్లు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనే విషయం తెలిసిన ప్రజలు కూడా చాలా మంది జాగ్రత్తలు తీసుకున్నారు. గతేడాది అక్టోబర్‌లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే పోలీసులు తనిఖీలు నిర్వహించడంతో భారీ ఎత్తున నగదు, నగలు బయటపడ్డాయి. ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు రూ.50 వేల కంటే ఎక్కువగా డబ్బు రవాణా చేస్తే తప్పని సరిగా ఆ నగదుకు సంబంధించిన రసీదు ఉండాలి. గత అనుభవాలను దృష్టి ఉంచుకొని చాలా మంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసు సిబ్బందికి బందోబస్తు అంశాలను ఉన్నతాధికారులు ఇప్పటికే వివరించారు. అన్ని విభాగాలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి ఎన్నికలకు సిద్ధమయ్యారు. మూడు నెలల కిందటే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన పోలీసులు, పార్లమెంట్ ఎన్నికలను కూడా అదే విధంగా నిర్వహించేందుకు తగిన బందోస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల వేల ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు డబ్బు, మద్యం ఇతర సామగ్రి పంచే అవకాశం ఉంటుంది. అదే విధంగా అక్రమ రవాణా కూడా ఉంటుంది. వీటిని అడ్డుకోవడమే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## దిల్‌సుఖ్‌నగర్‌లో నగదు పట్టివేత

మలక్‌పేట, మార్చి 17: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సౌత్-ఈస్ట్ జోన్ డీసీపీ ధరావత్ జానకీ, మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు ఆదివారం సాయంత్రం దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్ చౌక్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టి, ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తీసుకెళ్తున్న రూ.లక్షా ఐదు వేలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈసీఐఎల్ సైనిక్‌పురికి చెందిన శ్రీధర్ భద్రాద్రి కొత్తగూడెం సింగరేణిలో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో శ్రీధర్ అతడి భార్య శిరీషతో కలిసి కొత్తపేట నుంచి కూకట్‌పల్లి వైపు వ్యాగన్ ఆర్ కారులో వెళ్తుండగా, దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్ చౌక్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. శిరీష హ్యాండ్ బ్యాగును తనిఖీ చేయగా.. అందులో రూ. లక్షా ఐదు వేలు లభించాయి. నగదుకు సంబంధించిన వివరాలను పోలీసులు అడుగగా, బంగారం కొనేందుకు నగదు తీసుకెళ్తున్నట్లు చెప్పి.. సరైన ఆధారాలు చూపించకపోవడంతో పోలీసులు ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో సౌత్-ఈస్ట్ జోన్ డీసీపీ ధరావత్ జానకీ, మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీఐ ఆంజనేయులు, ఎస్ఐ సీహెచ్. సురేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



దిల్‌సుఖ్‌నగర్‌లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ ధరావత్ జానకీ, మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు

## క్యూనెట్ మోసాలను అరికట్టేందుకు.. పాలసీ రూపొందించాలి




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న గురుప్రీత్‌సింగ్ తదితరులు

ఖైరతాబాద్, మార్చి 17: క్యూనెట్ ఆర్థిక మోసాలను అరికట్టేందుకు పాలక ప్రభుత్వం ప్రత్యేక పాలసీ తీసుకురావాలని ఆర్థిక మోసాల బాధితుల సంక్షేమ సంఘం ప్రతినిధి గురుప్రీత్‌సింగ్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం ప్రతినిధులు అనుజా, ఫణీంద్రతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఎల్‌టీటీఈ మాజీ కమాండర్ విజయ్ ఈశ్వరన్ స్థాపించిన క్యూనెట్, దాని అనుబంధ సంస్థలు దేశ, విదేశాల్లో విస్తృతమయ్యాయని, వారి మోసాలకు ఎందరో బలైపోతున్నారన్నారు. చైన్ బిజినెస్ పేరుతో లక్షలాది రూపాయలను అమాయక ప్రజల నుంచి దోచుకుంటున్నారన్నారు. సినీ ప్రముఖులు ఇలాంటి సంస్థల తరపున ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. నటీ నటులు ప్రమోట్ చేస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోక తప్పదన్నారు. తాజాగా.. ప్రముఖ భారత మాజీ టెన్నిస్ క్రీడాకారిణి సైతం ప్రమోట్ చేయడం బాధాకరమన్నారు. క్యూనెట్‌కు సంబంధించిన వస్తువులను సరఫరా చేసే కొరియర్ సంస్థలపై నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వం స్పందించి క్యూనెట్, దాని అనుబంధ సంస్థలపై ఉక్కుపాదం మోపాలని కోరారు.

## చిక్కడపల్లిలో వృద్ధుడి హత్య

చిక్కడపల్లి, మార్చి17: చిక్కడపల్లి పీఎస్ పరిధిలో ఓ వృద్ధుడు (72) దారుణ హత్యకు గురయ్యాడు. ఇన్‌స్పెక్టర్ సీతయ్య కథనం ప్రకారం.. ఆదివారం ఉదయం బాగ్‌లింగంపల్లి మీనాక్షి హోటల్ ఎదురుగా ఉన్న పుట్‌పాత్‌పై ఓ వ్యక్తి రక్తం మడుగులో పడి ఉన్నాడంటూ స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా.. అతడు అప్పటికే మృతి చెందాడు. హంతకులు రాయితో తలపై కొట్టి హత్య చేశారు. మృతుడి వద్ద లభించిన ఆధారాలతో అతడిపేరు శాస్త్రీ గోపాల్‌గా గుర్తించారు. కుటుంబ వివరాలు, చిరునామా తెలియలేదు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఎవరికైనా మృతుడి ఆచూకీ, వివరాలు తెలిస్తే చిక్కడపల్లి పోలీసులకు తెలుపాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్మీ ఉద్యోగి మృతి

శంషాబాద్ రూరల్, మార్చి 17: రోడ్డు ప్రమాదంలో ఆర్మీ ఉద్యోగి మృతి చెందాడు. శంషాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన జమాలుద్దీన్ (39) ఆర్మీ ఉద్యోగి. విజయవాడలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రస్తుతం అతడు సెలవుల్లో ఉన్నాడు. శనివారం రాత్రి అతడు సికింద్రాబాద్ నుంచి తన గ్లామర్ బైకుపై మహబూబ్‌నగర్‌కు వెళ్తుండగా.. పెద్దగోల్కొండ ఔటర్‌సర్వీస్ రోడ్డులోకి రాగానే గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడు కింద పడిపోవడంతో తలకు గాయాలై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు ఆదివారం శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్‌ను ఎవరు వీడినా ఒరిగేదేమి లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్ కుమార్ గౌడ్

అబిడ్స్, మార్చి 17: బీఆర్ఎస్ పార్టీని ఎవరు వీడినా ఒరిగేదేమి లేదని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. గౌలిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నందకిశోర్ వ్యాస్ బిలాల్‌కు టికెట్ కేటాయించడంతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెండుసార్లు పర్యటించి ఆయన గెలుపు కోసం ప్రచారం చేశారని గుర్తు చేశారు. ఆయన గెలుపు కోసం మేమంతా ఎంతో కృషి చేశామని, ఫలితంగానే అరవై వేల ఓట్లు వచ్చాయన్నారు. పార్టీ అధికారం కోల్పోవడం వల్లే పార్టీ మారారని విమర్శించారు. పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేంత వరకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మహ్మద్ అహ్మద్, మహ్మద్ సలీం, మహ్మద్ గౌస్, అక్బర్ అలీ షరీఫ్, నరేశ్ గౌడ్, జైనగేశ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## టీ హబ్‌లో స్టార్టప్ మహాకుటుంబ్

సిటీబ్యూరో, మార్చి 17 (నమస్తే తెలంగాణ): అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సరికొత్త ఆలోచనలతో స్టార్టప్‌లను ప్రారంభించిన ఔత్సాహిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు టీ హబ్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు. స్టార్టప్ మహాకుటుంబ్-2024 పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో ఏర్పాటు చేసిన స్టార్టప్‌లను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వారికి అవసరమైన మద్దతు, ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. ఇప్పటికే టీ హబ్ కేంద్రంగా స్టార్టప్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీలతో పాటు ఇతర స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు స్టార్టప్ మహాకుటుంబ్ -2024 కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అటల్ ఇన్నోవేషన్ సెంటర్‌తో మొబిలిటీ స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు మూడో విడత కార్యక్రమాన్ని టీ హబ్‌లో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజా రవాణా వ్యవస్థలో మెరుగైన మౌలి కవసతులు కల్పించడంతో పాటు సరికొత్త ఆలోచనలతో స్టార్టప్‌లను ఏర్పాటు చేసి ప్రారంభ దశలో ఉన్న వారికి అసవరమైన సహకారం అందించేందుకు మొబిలిటీ కోహర్ట్-3ని నిర్వహిస్తున్నామని, మరిన్ని వివరాలకు టీ హబ్‌లో సంప్రదించాలని సూచించారు.

## అక్రమ నగదు, మద్యం నివారణకు తనిఖీలు..

- జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్

సిటీబ్యూరో, మార్చి17: లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో ఆదివారం మొదటి రోజు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూ.1,46,350 విలువజేసే వస్తువులతో పాటు 9.11 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని, ఇద్దర్ని అరెస్టు చేసి కేసులు నమోదు చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన మొదటిరోజు నుంచే ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేసేందుకు ఎస్ఎస్‌టి ఎఫ్ఎస్‌టి బృందాలతో పోలీసు శాఖ తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఉదయం ఒక టీమ్, రాత్రి ఒక టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో నియోజకవర్గాన్ని మూడు టీమ్‌లతో 24 గంటల పాటు తనిఖీలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## 5.3 కేజీల గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్టు



అమీర్‌పేట, మార్చి 17: సనత్‌నగర్ పీఎస్ పరిధిలో ఇద్దరు యువకుల నుంచి మేడ్చల్ ఎస్ఓటీ బృందం గంజాయి స్వాధీనం చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. భువనేశ్వర్ నుంచి గంజాయిని తీసుకొచ్చి.. నగరంలో విక్రయిస్తున్న హైమావతినగర్‌కు చెందిన రాకేశ్ (23)ను ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్దనుంచి 1.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అతడిని ప్రశ్నించగా.. బల్కంపేటకు చెందిన పవన్‌కుమార్ పేరు చెప్పాడు. పవన్ కుమార్ వద్ద నుంచి 4 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరి నుంచి 5.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఇటీవలే నిందితులిద్దరు కలిసి భువనేశ్వర్ నుంచి 6 కేజీల గంజాయి తీసుకొచ్చారని, అందులోంచి 700 గ్రాముల గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో నింపి.. దినసరి కూలీలు, విద్యార్థులకు విక్రయించారని పోలీసులు తెలిపారు.. తదుపరి దర్యాప్తు నిమిత్తం ఇద్దరిని సనత్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

### పబ్‌పై కేసు నమోదు..

బంజారాహిల్స్, మార్చి 17: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పబ్ నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. రోడ్ నం. 36లోని లోకో పబ్‌ను నిర్వాహకులు అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచుతూ.. నిబంధనలను అతిక్రమించారు. పలువురు పోలీసుల దృష్టికి తీసుకురాగా, పబ్ యజమాని భరత్ సూర్య చౌదరి, మేనేజర్ గణేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## పోలీసు కస్టడీకి ప్రణీత్‌రావు

సిటీబ్యూరో, మార్చి 17 (నమస్తే తెలంగాణ): ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును పంజాగుట్ట పోలీసులు ఆదివారం తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఎస్ఐబీలో విలువైన సమాచారమున్న హార్డ్ డిస్కులు, కంప్యూటర్లలోని డాటాను తన వ్యక్తిగతమైన డివైస్‌లలోకి కాపీ చేసుకొని వాటిని ధ్వంసం చేసి, వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేశాడని ఎస్ఐబీ అధికారులు పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రణీత్‌రావుపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేసి, ఇటీవలే అతడిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుపై మరింత సమాచారం రాబట్టేందుకు ప్రణీత్‌రావును తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా.. న్యాయస్థానం అతడిని ఏడు రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది. ఇందులో భాగంగా చంచల్‌గూడ జైల్లో ఉన్న ప్రణీత్‌రావును పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ కేసు దర్యాప్తునకు ప్రత్యేక బృందాన్ని సీపీ ఏర్పాటు చేశారు. ఈ దర్యాప్తు బృందం ఎస్ఐబీ కార్యాలయంలో ప్రణీత్‌రావును మొదటి రోజు విచారించింది.

## రైల్లోంచి పడి.. పదో తరగతి విద్యార్థి మృతి

కాచిగూడ, మార్చి 17: ప్రమాదవశాత్తు రైల్లోంచి జారిపడి ఓ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ చిమ్నా నాయక్ కథనం ప్రకారం.. అంబర్‌పేటలోని సీపీఎల్ ప్రాంతానికి చెందిన సురేందర్ కుమారుడు చిన్నపాక బాలాజీ (16) పదో తరగతి చదువుతున్నాడు. సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఆదివారం అతడు స్నేహితులతో కలిసి ఫలక్‌నుమాలోని ఆలయానికి దైవదర్శనానికి ఎంఎంటీఎస్ రైల్లో వెళ్తుండగా.. కాచిగూడ- మలక్‌పేట రైల్వేస్టేషన్ మధ్య నింబోలిఅడ్డ రైల్వే ట్రాక్ సమీపంలో ప్రమాదవశాత్తు రైల్లోంచి బాలాజీ జారిపడి.. అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## రైల్వే కూలీ ఆత్మహత్య

మారేడ్‌పల్లి, మార్చి 17: కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో ఓ రైల్వే కూలీ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ లాలాగూడ ప్రాంతానికి చెందిన బి. దుర్గాప్రసాద్ (36) రైల్వే కూలీ. అతడు కొంత కాలంగా కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అతడు ఆదివారం ఉదయం లాలాగూడ - సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బైక్ అదుపుతప్పి.. యువకుడి మృతి



గణేశ్ (ఫైల్)

జీడిమెట్ల, మార్చి 17: బైక్ అదుపు తప్పి.. చెట్టును ఢీ కొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. మరో యువకుడికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సతీష్ రెడ్డి కథనం ప్రకారం.. చింతల్ భగత్ సింగ్‌నగర్‌కు చెందిన ముప్పిడి గణేశ్ (28) శనివారం అర్ధరాత్రి అతడి స్నేహితుడు సాయితేజతో కలిసి యమహా వాహనంపై చింతల్ నుంచి షాపూర్‌నగర్ వైపు వెళ్తున్నారు. వాహనం హెచ్ఎంటీ దర్గా వద్ద అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన గణేశ్ అక్కడికక్కడే మృతి చెందగా.. సాయితేజకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడు గణేశ్ తండ్రి నరసింహా ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PACKERS & MOVERS**

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

**PEST CONTROL**



★ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

**GOLD FINANCE**



★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

**MEANS OLD AGE HOME**



★ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

**EDUCATION**

★ Dear Science and Maths Teachers around Himayat Nagar "To Scale Greater Heights" in your Career Whats App your details on 6309824365. NT-319784

**LEASE**

★ G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

**PLOT FOR SALE**



★ వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గ॥లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

★ Shamirpet, Medchal Dist.- 194 Sq.yards - Plot for Sale. Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-327963

**యాదాద్రి To భద్రాచలం హైవే**

★ వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

**లాంచింగ్ ఆఫర్**

★ బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

**FLAT FOR SALE**



★ Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★ Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★ Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★ Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

**HOUSE FOR SALE**



★ కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

**WANTED**




★ ప్రముఖ ISO Certified సంస్థ నందు పని చేయుటకు నిరుద్యోగ యువకులు ఆఫీస్ అసిస్టెంట్స్ మరియు టెలికాలర్స్, హెల్పర్స్ వెంటనే కావలెను. 7675910480. NT-319995

★ Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

**FIELD SUPPORT ENGINEERS**

★ Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

**టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్**

★ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

**CHANGE OF NAME**

I, KSHIPRA SINGH (New Name), previously called SHIPRA SINGH (Old Name), R/o. H.No. 7-1-282, F-101, Sai Krishna Apartment, Scientific Colony, Near Yellamma Temple, Balkampet, Ameerpet, Sanjeev Reddy Nagar, Hyderabad- 500038, T.S., India. and solemnly declare

**WANTED TEACHERS**

★ SAGE SCHOOL (CBSE), Uppal Road, Medipally. Requires Experienced, Administrators, Front Office Executives, Student Counselors, Accountant, Passionate Teachers for all Classes & Subjects including Art, Computer, Skating. Attractive Salary. Walk-in-Interview on 16/03/24 to 18/03/24 from 9 am to 3 pm. 9010802229/9908783168 hr@sageschool.edu.in NT-320000

**CHANGE OF NAME**

★ AVIRNENI LAVANYA (Old name) H.No. 8-7-57/62, Hasthinapuram Central, Hyderabad. Hence changed my name as CHINTHA MANENI LAVANYA D/o. CHINTHAMANENI BRAHMANANDHA RAO (New name) NTZ-324530

★ I, Sameena Sultana W/o, Gajam Dayakar R/o Plot No 25 Srisainagar Colony, L B Nagar Hayathnagar Hyderabad -500068. K V Ranga Reddy Telangana. have changed my name to Gajam Sirisha for all purposes. NT-10515

★ I, POOJA AGARWAL D/o. MADAN LAL AGARWAL R/o. 3-6-69/4, FLAT. No. 513, 5th FLOOR, OM SHANTI CENTRAL PARK, BASHEER BAGH, HYD, TS, 500001, CHANGE MY NAME AS "POOJA GOEL W/o. HEMANTH GOEL NT-319795

★ I, "SADEQUA" BEGUM W/o Mohammed Ehsan Ul Haq, R/o H.No. 17-1-210/3/9/B, Water Tank Road, Santosh Nagar Hyderabad, has Changed My Name as "SADEQA BEGUM". NT-327965

★ I, Lalita Shrivishnu patil W/o Vasireddy Vijaya kumar R/o 5-9-22/8a, 1st floor, Adarsh nagar, Hyderabad-500063 Have changed my Name from lalita spatil to Lalita ShriVishnu patil NT-328419

**పాస్‌పోర్ట్ పోయినది**

★ Y దుర్గా భవాని D/o. సత్యనారాయణ, R/o: 6-55, ఇందిరా నగర్ కాలనీ, బోడుప్పల్ R.R. డిస్ట్.-92, నా అసలు పాస్‌పోర్ట్ నం. V9868348, టోలి చౌకీ నుండి ఖైరతాబాద్‌కి ప్రయాణిస్తున్నప్పుడు పోయింది. దొరికితే Cont: 7989568179. NT-328418

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

| | | | |
|---|---|---|---|
| చిక్కడపల్లి, సికింద్రాబాద్ | 9182777202 | అమీర్‌పేట్, మెహిదీపట్నం | 9182777126 |
| మల్కాజిగిరి, E.C.I.L | 9182777125 | దిల్‌సుఖ్‌నగర్ | 9182777805 |
| ఉప్పల్, తార్నాక | 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ | 9182777204 |
| L.B.నగర్, వనస్థలిపురం | 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ | 9182777205 |